


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 303 | ఆదివారం 30 నవంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారు : మంత్రి సీతక్క



2వ

## సర్పంచ్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పోటీపై టీపీసీసీ చీఫ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



2వ

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి కొత్త సేవలు



2వ

## బీసీ బిల్లు కోసం ఢిల్లీలో తాడోపేడో తేల్చుకుందాం..

వీహెచ్ కీలక వ్యాఖ్యలు



2వ

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



2వ

## పాకిస్థాన్ - ఆఫ్ఘన్ మధ్య ఉద్రిక్తతలు..

కాబూల్‌కు భారత్ సహాయం..



2వ

## 'ఇకపై మా మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలూ ఉండవు'

### డీకే శివకుమార్‌ను ఉద్దేశించి సిద్ధూ



**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** కర్ణాటక ముఖ్యమంత్రి పీఠంపై నెలకొన్న ఊహాగానాలకు తెరదించే ప్రయత్నంలో భాగంగా.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారం ఉదయం కలిసి భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య.. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము ఈ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్నామని సిద్ధరామయ్య తెలిపారు. ఈ భేటీలో ఏ అంశం గురించి ప్రధానంగా చర్చించలేదని.. నెల రోజుల నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే తాము కలిసి సమావేశమయ్యామని చెప్పారు.

బీజేపీ-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల ఈ తప్పుడు ప్రచారాలను తాను, డీకే శివకుమార్ ఉమ్మడిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక ఎన్నికలపైనే ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేస్తామని ప్రకటించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని హామీ ఇచ్చారు.

"మేము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నాం. హైకమాండ్ ఏం చెప్పినా, దానిని అందరం అనుసరిస్తాం" అని డీకేఎస్ స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. రాబోయే 2028 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి పదవికి సంబంధించిన నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ప్రచారం జరుగుతోంది. రెండున్నరేళ్ల తర్వాత డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా గతంలో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతున్నా.. పార్టీ మాత్రం దీనిని పదే పదే ఖండిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు నేటి భేటీ జరగడం, ఇద్దరు నేతలు ఐక్యతా సందేశాన్ని ఇవ్వడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది.

## 'ఆ స్లీపర్ బస్సులు ఇక వాడొద్దు, పక్కన పెట్టేయండి'

### రాష్ట్రాలకు NHRC కీలక ఆదేశాలు



2వ

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల వరుసగా జరుగుతున్న ఘోర బస్సు ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌ఎచ్‌ఆర్సి) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్లీపర్ కోచ్ బస్సులను తక్షణమే రోడ్లపై నుంచి పక్కన పెట్టేయాలని ఎన్‌ఎచ్‌ఆర్సి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.

దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ స్లీపర్ బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని.. దీనివల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కర్నూలు, సౌదీ బస్సు ప్రమాదాల వంటి ఘటనల కారణంగా ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణం ఎంత వరకు సురక్షితమనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. దీనిపై పలువురు ఫిర్యాదు చేయడంతో మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది.

# రాజీవ్ గాంధీపై చేయి వేస్తే నీ తాట తీస్తాం.. జాగ్రత్త!

## కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ హెచ్చరిక

- కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్ఎల్‌సీ దయాకర్ తీవ్ర ఫైర్
- 'కేసీఆర్ దీక్ష డ్రామా అందరికీ తెలుసు' - దయాకర్ విమర్శ
- అమరవీరుల త్యాగాలను బీఆర్‌ఎస్ ఎందుకు మరచిందో?
- మహేష్ గౌడ్ మాటకు కేటీఆర్ టెన్షన్: కాంగ్రెస్ వ్యాఖ్య
- సోనియా వల్లే తెలంగాణ... తర్వాత అవమానాలా?
- 'తెలంగాణ నిజమైన బిడ్డ రేవంత్ రెడ్డి' - దయాకర్ ప్రశంస


మిగతా 2 లో

కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ వచ్చిందని బీఆర్ఎస్ చెప్పుకుంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఇవాళ సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 'కేసీఆర్ దీక్ష ఎలా చేశాడో, ఎలాంటి ఫ్లూయిడ్స్ తీసుకున్నాడో అందరికీ తెలుసు. 1200 మంది అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్ష పెద్దదా?' అని ప్రశ్నించారు. శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కిష్టయ్య వంటి ఉద్యమ వీరుల త్యాగాలను బీఆర్ఎస్ ఎందుకు గుర్తు చేసుకోదని ధ్వజమెత్తారు.



## దిత్వా తుఫాను బీభత్సం..

### విద్యా సంస్థలకు సెలవు, విమానాలు రద్దు



2వ

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫానుతో శ్రీలంక అతలాకుతులమవుతోంది. తుఫాను కారణంగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఇప్పటి వరకూ చనిపోయిన వారి సంఖ్య 64కు చేరుకోగా.. మరో 34 మంది ఆచూకీ గల్లంతయ్యింది. తమిళనాడులో ఈ తుఫాను ప్రభావం శుక్రవారం రాత్రి మొదలైంది. నాలుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తుండగా.. డెల్టా, ఉత్తర తీర జిల్లాల్లో గంటకు 90 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి.

## సర్కారు సంచలన నిర్ణయం..

### వాట్సాప్‌ను దేశవ్యాప్తంగా నిషేధిస్తున్నట్లు ప్రకటన?




2వ

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్‌పై దేశంలో పూర్తిగా నిషేధం విధించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రష్యా ప్రభుత్వం వెల్లడించింది. తమ దేశంలోని చట్టాలకు అనుగుణంగా వాట్సాప్ పని చేయడం లేదని, నేరాలను అరికట్టడంలో సహకరించడం లేదని రష్యా ప్రభుత్వం తీవ్రంగా ఆరోపించింది. చట్టాలకు అనుగుణంగా సర్వీసులు లేకపోతే సంపూర్ణ నిషేధం విధిస్తామని కఠినంగా హెచ్చరించింది.

## మేడారం జాతరకు జాతీయ హోదా సాధ్యం కాదు : కిషన్ రెడ్డి



2వ

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** మేడారం జాతరకు జాతీయ హోదా సాధ్యం కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఏ ఉత్సవాలకు జాతీయ హోదా లేదన్నారు. శనివారం వరంగల్ జిల్లాలో కిషన్ రెడ్డి పర్యటించారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఇందుకోసం ఆయన వందేభారత్ రైలులో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్నారు. రేల్వే స్టేషన్ క్యాంటీన్?లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతరపై కీలక వ్యాఖ్యలు చేశారు. మేడారం జాతర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కిషన్ రెడ్డి చెప్పారు. వరంగల్ అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధతో ఉందని చెప్పారు. రామప్ప, వేయిస్తంబాల గుడికి పూర్వవైభవం వచ్చిందన్నారు. భక్తుల అవసరాలకు తగట్టు వసతులు సమకూరుస్తామని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోసం లేఖ రాస్తే స్పందన లేదన్నారు.




## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి
## కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** ఇటీవల జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొంథా తుఫాను కారణంగా ధ్వంసమైన కోనసీమ జిల్లాలోని కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ దిష్టి తగిలి కోనసీమకు ఇలా జరిగిందంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చకు దారి తీశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పవన్ కళ్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

పవన్ కళ్యాణ్ "తెలంగాణ వాళ్ల దిష్టి తగలడం వల్లే కోనసీమలో కొబ్బరి చెట్లు నాశనం అయ్యాయి" అంటూ చేసిన వ్యాఖ్యలను అనిరుధ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. "మా దిష్టి తగిలితే అసలు పవన్ కళ్యాణ్ గెలిచేవాడా?" అని ఆయన ప్రశ్నించారు. అలాగే "మేము వాళ్లు బాగుండకూడదు అని నిజంగానే అనుకుంటే, హైదరాబాద్‌లో వాళ్లు ఉండగలుగుతారా?" అని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటూ, ఇక్కడి వనరులను వాడుకుంటూ, ఇక్కడే సినిమాలు విడుదల చేస్తూ, తెలంగాణ ప్రజలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

"వాళ్లలాగా మేము ఒకరి కాళ్లు పట్టుకోలేం, లంచాలు ఇచ్చి పని చేసుకోలేం" అని పేర్కొంటూ పవన్ కళ్యాణ్ పార్టీ తీరును పరోక్షంగా విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేసే ఒకసారి ఆలోచించుకోవాలని.. తప్పు చేసిన వారిని తాను పక్కాగా టార్గెట్ చేస్తానని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రకమైన వ్యాఖ్యలు సరికాదని, ఇలా మాట్లాడితే ఊరుకునేది లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రాల మధ్య, ప్రజల మధ్య విద్వేషాలను పెంచేలా మాట్లాడినందుకు పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పాకిస్థాన్ - ఆఫ్ఘన్ మధ్య ఉద్రిక్తతలు..
## కాబూల్‌కు భారత్ సహాయం..



**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** రెండు ముస్లిం దేశాలు పాకిస్థాన్ – ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఇటీవల కాలంలో ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇదే సమయంలో కాబూల్‌కు భారత్ మధ్య సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. ఇటీవల కాలంలో ఆఫ్ఘన్ భూభాగంలోకి పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్లో తొమ్మిది మంది పిల్లలు ఒక మహిళతో మరణించారు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత, భారతదేశం శుక్రవారం మందులు, టీకాలు, మానవతా సహాయాన్ని ఆఫ్ఘనిస్థాన్‌కు పంపింది.

ఆఫ్ఘనిస్థాన్ తక్షణ ఆరోగ్య అవసరాలను తీర్చడానికి ఈ సహాయం అందించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఏప్రిల్, సెప్టెంబర్‌ల తర్వాత, ఈ ఏడాది భారతదేశం ఆఫ్ఘనిస్థాన్‌కు అందించిన మూడవ అతిపెద్ద వైద్య సహాయం ఇది. ఇదే సమయంలో భారత్–ఆఫ్ఘనిస్థాన్ మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలపడుతున్నాయి. భారతీయ కంపెనీ జైడస్ లైఫ్‌సైన్సెస్ – ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన రోఫీస్ ఇంటర్నేషనల్ గ్రూప్ మధ్య 100 మిలియన్ల డాలర్ల భారీ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై దుబాయ్‌లోని ఆఫ్ఘన్ కాన్సులేట్‌లో ఇరు పక్షాలు సంతకం చేశాయి. ఒప్పందంలో భాగంగా మొదట భారతదేశం నుంచి ఆఫ్ఘన్‌కు మందులను ఎగుమతి చేస్తుంది, తరువాత కాబూల్‌లో ఔషధాల తయారీని ప్రారంభించడానికి సాంకేతికతను బదిలీ చేస్తుంది. ఇటీవల భారతదేశాన్ని సందర్శించిన ఆఫ్ఘన్ పరిశ్రమ %ఉ% వాణిజ్య మంత్రి నూరుద్దీన్ అజీజీ, ఈ అవగాహన ఒప్పందాన్ని ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ.. ఆఫ్ఘనిస్థాన్‌లో పనిచేస్తున్న పరిశ్రమలకు "పూర్తి భద్రతా హామీలు" అందిస్తామని హామీ ఇచ్చారు.

పాక్ – ఆఫ్ఘన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు..

ఇటీవల కాలంలో ఆఫ్ఘన్–పాకిస్థాన్ సరిహద్దులో పరిస్థితి మరింత దిగజారుతూనే ఉంది. నవంబర్ 24, 25 రాత్రి, పాకిస్థాన్ జెట్‌లు ఆఫ్ఘన్ ప్రావిన్సులైన ఖోస్ట్, కునార్, పాక్టికాపై బాంబు దాడి చేశాయి. తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ కథనం ప్రకారం.. ఖోస్ట్‌లోని ఒక ఇంట్లో బాంబు దాడి జరిగింది, ఈ ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలు, ఒక మహిళ మరణించారు. అలాగే ఈ ప్రమాదంలో కునార్, పాక్టికాలో నలుగురు పౌరులు గాయపడ్డారు. దీనిని ఆయన అనాగరిక దాడిగా అభివర్ణించాడు, ఇలాంటి దాడులు కొనసాగితే, ఆఫ్ఘనిస్థాన్ కూడా అదే విధంగా స్పందిస్తుందని హెచ్చరించారు. అయితే బాంబు దాడిపై పాకిస్థాన్ సైన్యం ఇంకా అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. అక్టోబర్ 19న టర్కీ, ఖతార్ మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదిరినప్పటికీ, పాకిస్థాన్ – ఆఫ్ఘనిస్థాన్ మధ్య పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.

## రాజీవ్ గాంధీపై చేయి వేస్తే నీ తాట తీస్తాం.. జాగ్రత్త!
## కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ హెచ్చరిక

కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన సేవలను గుర్తుచేస్తూ, 'మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడితే కేటీఆర్ ఎగిరి పడుతున్నాడు' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో చిన్నారెడ్డి



నాయకత్వంలో సాగిన సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలక పాత్ర ఉందని గుర్తు చేశారు. సాగరహారం రోజు కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారు? అంటూ దయాకర్ నిలదీశారు. తెలంగాణ సాధనకు వ్యతిరేకంగా కేసీఆర్ అవకాశవాద రాజకీయాలు చేశాడని, మిలియన్ మార్చ్‌ను కూడా అడ్డుకున్నాడని ఆరోపించారు. ఉదంతంలో కోదండరాం, గద్దర్, అందెశ్రీ, గూడ అంజయ్యలను కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చింది అని కేసీఆర్ అన్నాడు. అదే సోనియాను తర్వాత బజారుకీడుస్తున్నారని అనడం నిచి రాజకీయమేగాని మరేమీ కాదు.. అని దయాకర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు.

తెలంగాణ నిజమైన బిడ్డ రేవంత్ రెడ్డినేనని పేర్కొంటూ, కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చి సోనియాకు రేవంత్ బహుమతి ఇచ్చాడు అని అన్నారు. అందె శ్రీ అంత్యక్రియలలో సీఎం రేవంత్ వ్యవహరించిన తీరు దేశం చూసి అబ్బురపడిందని కొనియాడారు. బీఆర్ఎస్‌లో ఇప్పుడు 'ఫోర్–20' మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పి అంబేద్కర్‌ను అవమానించాడని కూడా ఆరోపించారు. 'రాజీవ్ గాంధీపై చేయి వేస్తే నీ తాట తీస్తాం.. జాగ్రత్త!' అని కేటీఆర్‌ను హెచ్చరించారు. తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం 'కల్ల' అని ప్రకటించారు. ఉద్యమకారులను జైలులో పెట్టిన చరిత్ర కేసీఆర్ ది అని, రాక్షసంగా వ్యవహరించాడని అని దయాకర్ విమర్శించారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన చీరలు, కేసీఆర్ ఇచ్చిన చీరలు.. జనం తేడా చూస్తున్నారని, పిచ్చి మాటలు మాట్లాడి కేటీఆర్ తన ఇజ్జత్ తీసుకోవద్దని దయాకర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఊసరవెల్లితో పోలుస్తూ, అది కూడా వాళ్లను చూసి సిగ్గుపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి పేరు ఎత్తడానికి కూడా కేసీఆర్‌కు భయం.. అసెంబ్లీకి రావడానికి కారణమే రేవంత్ రెడ్డి భయం అని దయాకర్ వ్యాఖ్యానించారు.

## విద్యుత్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యం..
## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్ డిమాండ్ పెరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ ఆయన విద్యుత్ రంగంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సీఎంతో పాటు కేబినెట్‌లోని సహచరులంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తెలంగాణను 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని చూస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకేసారి 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని తెలిపారు. 2047 వరకు లక్ష మెగావాట్లకు పైగా విద్యుత్ అవసరం అవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27,769 మెగావాట్లుగా ఉందన్నారు. హైదరాబాద్ భవిష్యత్తులో గ్లోబల్ హబ్‌గా మారబోతున్న దృష్ట్యా విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించామన్నారు.

భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు..

విద్యుత్ ఉంటేనే అన్ని రంగాల అభివృద్ధి సాధ్యమని భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ వినియోగంలో 2030 వరకు 50 శాతం గ్రీన్ ఎనర్జీనే ఉండాలని పారిస్ ఒప్పందం చెబుతోందని అన్నారు. 2070 వరకు పూర్తిగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించాలనే ఒప్పందం ఉందన్నారు. సోలార్, థర్మల్, విండ్, స్టోరేజీలలో మనం వెనుకబడి ఉన్నామన్నారు. విద్యుత్ స్టోరేజీపై మనం ఇంతవరకు సరిగ్గా ప్లాన్ చేసుకోలేదని తెలిపారు. 2027 నుంచి 2028 వరకు థర్మల్ పవర్‌లో మనకు ఇబ్బందులు ఉండవన్నారు. 2029 నుంచి 2030 వరకు వెయ్యి మెగావాట్లు మైనస్‌లోకి వెళ్తామని అన్నారు. 2029–30 నాటికి విద్యుత్ స్టోరేజీ 8,207 మెగావాట్లు అవసరమని.. సోలార్ పవర్ కొనుగోలు చేయాలంటే 25 ఏళ్ల అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## మేడారం జాతరకు జాతీయ హెూదా సాధ్యం కాదు: కిషన్ రెడ్డి

జాతీయ హెూదా కోసం ప్రభుత్వం డిమాండ్:

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి, గిరిజన జాతర అయిన మేడారం మహాజాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు వేదికలపై ప్రస్తావించారు. కుంభమేళాకు కేటాయిస్తున్నట్లుగానే రూ.వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం మహాజాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరగబోతోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ తో అభివృద్ధి పనులు చేపట్టింది. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. మాస్టర్ ప్లాన్ తో మేడారం జాతర రూపురేఖలే మారబోతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.

## 'ఆ స్లీపర్ బస్సులు ఇక వాడొద్దు, పక్కన పెట్టేయండి'
## రాష్ట్రాలకు NHRC కీలక ఆదేశాలు

ప్రమాదాలకు కారణాలు ఇవే..!

ప్రస్తుతం దేశంలో తిరుగుతున్న బస్సుల్లో 50 శాతానికి పైగా స్లీపర్ ఏసీ బస్సులే ఉంటున్నాయి. అయితే ట్రావెల్స్ సంస్థలు ఇష్టానుసారం బస్సులను మార్పులు చేర్పులు చేసి నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అంతేకాకుండా చాలా బస్సుల్లో అగ్ని ప్రమాదాలను నియంత్రించే రక్షణ వ్యవస్థలు (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు) ఉండటం లేదు. ట్రావెల్స్ సంస్థలు కూడా బస్సుల కండీషన్‌పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టడం లేదు. ఇది చాలదన్నట్లుగా అత్యవసర ద్వారం ఉన్నచోట్ల కూడా సీట్లు ఏర్పాటు చేయడం లేదా అదనపు సీట్ల నిర్మాణంతో ప్రమాద సమయాల్లో అవి నిరుపయోగంగా మారుతున్నాయి. దీంతో ప్రమాద సమయాల్లో ప్రయాణికులు వాటిని తీసేసి బయటకు వెళ్లలేకపోతున్నారు.

## సర్కారు సంచలన నిర్ణయం..
## వాట్సాప్‌ను దేశవ్యాప్తంగా నిషేధిస్తున్నట్లు ప్రకటన?

యూజర్ల డేటా సురక్షితం కోసమే

రష్యా ఆరోపణలపై వాట్సాప్ మాతృసంస్థ మెటా స్పందించింది. యూజర్ల డేటా, కమ్యూనికేషన్‌ను సురక్షితంగా ఉంచే హక్కును ఉల్లంఘించేలా రష్యా చర్యలు తీసుకుంటుందని.. వాటిని తాము అడ్డుకుంటున్నందుకే మెసేజింగ్ యాప్‌పై నిషేధం విధించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించింది. రష్యాలో అత్యంత ప్రజాదరణ పొందిన మెసేజింగ్ సేవల్లో టెలిగ్రామ్, వాట్సాప్ ఉన్నాయి. దేశంలో ఉగ్రవాద, మోసపూరిత కార్యకలాపాలను పరిశీలించేందుకు వీలుగా.. మెసెంజర్‌లు, యాప్‌లతో కలిసి ప్రజల డేటాను యాక్సెస్ చేసే వీలు ఉండాలని రష్యా ప్రభుత్వం కొంత కాలంగా పట్టుబడుతోంది.

ఇందులో భాగంగా వాట్సాప్‌లో వినియోగదారులు కాల్స్ చేసుకోకుండా రష్యా ప్రభుత్వం ఆగస్టులోనే నిషేధం విధించింది. అంతేకాకుండా ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఆప్షన్ లేని దేశీయ మెసేజింగ్ యాప్ 'మాక్స్'కు మారాలని ప్రజలకు సూచించింది. రష్యా ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలపై సాంకేతిక నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజల హక్కులు కాలరాయడానికి, దేశంలోని ఉక్రెయిన్ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకోవడానికి అధ్యక్షుడు పుతిన్ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నిపుణులు పేర్కొన్నారు. రష్యా ప్రభుత్వం తమ దేశీయ యాప్‌లను ఎంచుకోవాలని ప్రజలకు సూచించింది.

## బీసీ బిల్లు కోసం ఢిల్లీలో తాడోపేడో తేల్చుకుందాం..
## వీహెచ్ కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** బీసీలకు 42 రిజర్వేషన్ల బిల్లుపై ఢిల్లీలోనే తాడోపేడో తేల్చుకుందామని బీసీ సంఘాలకు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంత్ రావు పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే విధంగా రాహుల్ గాంధీ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విషయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీలకు లేఖ రాశానని తెలిపారు. బీసీ బిల్లు అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఓబీసీలకు మేలు జరగాలంటే ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల బీసీ సంఘాలు హాజరు కావాలన్నారు. బీసీ బిల్లు కోసం ఢిల్లీలో ఇక తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు ప్రతిపాదన చేయడం రాహుల్ గాంధీ చేసినట్టు తెలిపి, దాన్ని అభినందనీయమని వీహెచ్ కొనియాడారు.

## దిత్వా తుఫాను బీభత్సం..
## విద్యా సంస్థలకు సెలవు, విమానాలు రద్దు

ఉత్తర, వాయువ్య దిశగా ప్రస్తుతం గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర–వాయువ్య దిశగా కదులుతోన్న తుఫాను పుదుచ్చేరికి దక్షిణ, ఆగ్నేయంగా 400 కి.మీ, చెన్నైకి దక్షిణంగా 500 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. నవంబరు 30న తెల్లవారుజామున తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు చేరుకుంటుంది.

దీని ప్రభావంతో ఉత్తర తమిళనాడులో అనేక చోట్ల, దక్షిణ తమిళనాడులో కొన్నిచోట్ల, పుదుచ్చేరి, కారైక్కల్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. మైలాడుతురై, కడలూరు, విళ్లుపురం, చెంగల్పట్టు, పుదుచ్చేరిలో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఒకటి రెండు చోట్ల అత్యంత భారీవర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. పుదుకోట్టై, తంజావూరు, తిరువారూరు, నాగపట్టణం, అరియలూరు, పెరంబలూరు, తిరుచ్చి, సేలం, కళ్లకురిచ్చి, తిరువణ్ణామలై, కాంచీపురం, చెన్నై, తిరువళ్లూరు, రాణిపేట, కారైక్కల్‌లో భారీ నుంచి అతి భారీ, వేలూర్, తిరుప్పత్తూర్, కృష్ణగిరి, ధర్మపురి, నామక్కల్, కరూర్‌లో భారీవర్షానికి అవకాశం ఉందని అంచనా వేసింది.

ఆదివారం తమిళనాడు దక్షిణ తీర, డెల్టా జిల్లాలు, కారైక్కల్‌లో గంటకు 55 నుంచి 65 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. తిరువళ్లూరు, రాణిపేట జిల్లాలో భారీ నుంచి అతి భారీ, ఒకటి రెండు చోట్ల అత్యంత భారీ వర్షాలు.. మిగతా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం, డిసెంబరు 1న తిరువళ్లూరు జిల్లాలో భారీవర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీచేసింది.

నాగపట్టణం, పాంబన్, తూత్తుకుడి, కారైక్కల్, చెన్నై, ఎన్నూర్, కాట్టుప్పళ్లి, పుదుచ్చేరి ఓడరేవుల్లో నాలుగో నెంబరు ప్రమాద హెచ్చరికలు జారీచేశారు. తుఫానుతో ధనుష్కోటిని మూసివేసి, పర్యాటకులు, వ్యాపారులు, ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించారు.

తుఫాను కారణంగా వచ్చే 48 గంటల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న అంచనాలతో చెన్నై విమానాశ్రయంలో విమాన రాకపోకలపై పరిమితి విధించారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకూ 54 విమానాలను రద్దుచేశారు. దీంతో మదురై, బెంగళూరు, సేలం, తూత్తుకూడి, తిరుచ్చరాపల్లి, హైదరాబాద్, జఫ్నా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.

శనివారం పెరంబలూరు, తిరువరూర్, నాగపట్టణం, కడలూరు, కళ్లకురుచ్చి, పుదుకొట్టైయ్, పుదుచ్చేరి, కరైకల్, మైలాదుతురై జిల్లాలో విద్యా సంస్థలను మూసివేశారు. విల్లుపురం, తంజావూరు, తిరుచ్చి జిల్లాల్లో కేవలం స్కూళ్లకు మాత్రమే సెలవులు ప్రకటించారు. పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ శనివారం నిర్వహించాల్సి పరీక్షలను రద్దు చేసి, సెలవు ప్రకటించింది.

తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అత్యవసర సమావేశం నిర్వహించి, చేపట్టాల్సిన చర్యల గురించి దిశనిర్దేశనం చేశారు. ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ దళాలను సిద్ధం చేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పోటీపై
## టీపీసీసీ చీఫ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పోటీ చేయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ నాయకులు గ్రౌండ్‌లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుంది గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడీ తెలుస్తుందని అందువల్ల సర్పంచ్ ఎన్నికలతో పాటు ఆ తర్వాత రాబోయే ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలు పోటీలో ఉండాలన్నారు. శనివారం గాంధీ భవన్?లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్?యూఐ, యూత్ కాంగ్రెస్?లో పని చేసిన వారికి పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్న అనేక మంది నాయకులు గతంలో ఎన్ఎస్?యూఐలో పని చేసినవారేనన్నారు. యూత్ కాంగ్రెస్?లో పని చేసిన నాయకులకు కార్పొరేషన్ చైర్మన్?లు, డీసీసీ అధ్యక్షులు అయ్యారని ఇలాంటి అవకాశాలు కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం అవుతుందన్నారు.

జంపింగ్ పాలిటిక్స్ వర్కౌట్ కాదు: మీరంతా పార్టీకి భవిష్యత్ అని పార్టీలో మీలాంటి యువత ఉంటేనే ఒక నాణ్యమైన నాయకత్వం వస్తుందన్నారు. జంప్ పాలిటిక్స్ చేస్తే కొంత కాలం బాగుంటుందని లాంగ్ పాలిటిక్స్ లో అది సక్సెస్ ను ఇవ్వదన్నారు. రాహుల్ గాంధీ ఎన్ఎస్?యూఐ, యూత్ కాంగ్రెస్?లు అంటే చాలా ఇష్టపడుతారని మీరు భవిష్యత్?లో మరింత మంచి అవకాశాలు సాధించాలని ఆకాంక్షించారు. కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందని యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మీకు మంచి భవిష్యత్ ఉందని రాబోయే రోజుల్లో మీకు ఇంకా మంచి పదవులు వస్తాయని చెప్పారు.

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్..
## అందుబాటులోకి కొత్త సేవలు

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** మెట్రో ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ యాజమాన్యం గుడ్ న్యూస్ చెప్పింది. మెట్రో రైలులో ప్రయాణించే ప్రయాణికుల లగేజీ కష్టాలను తీర్చనుంది. ఇందుకోసం టక్కీట్ అనే సంస్థతో కలిసి పనిచేయనుంది. తొలివిడతలో కేవలం ఏడు స్టేషన్లలోనే ఈ సదుపాయం అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. మెట్రోలో ప్రయాణించే వారి వద్ద హెల్మెట్లు, బ్యాగులు, ఇతర షాపింగ్ సంచులు వంటివి ఉంటుంటాయి. రద్దీగా ఉండే సమయాల్లో అయితే వీటిని మోస్తూ జర్నీ చేయడం చాలా కష్టం. ఇకపై మెట్రో ప్రయాణికులకు ఆ బాధలుండవు. లగేజీని స్టేషన్లలోనే లాకర్లో సేఫ్ గా పెట్టుకుని, హ్యాండ్స్ ఫ్రీగా సిటీలో చక్కర్లు కొట్టేయొచ్చు.

మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్ల వాడటం చాలా ఈజీగా ఉంటుందని టక్కీట్ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ఉప్పల్ మెట్రో స్టేషన్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు ఎల్అండ్ ట మెట్రో ఎండి, సీఈఓ, కేవీబీ రెడ్డి తెలిపారు. ఎంత టైం లాకర్ యూజ్ చేసుకుంటారో సెలెక్ట్ చేసుకుని డిజిటల్ పేమెంట్ చేయాల్సి ఉంటుందన్నారు. మియాపూర్, అమీర్ పేట, పంజాగుట్ట, ఎల్బీనగర్, ఉప్పల్, పరేడ్ గ్రౌండ్స్, హైటెక్ సిటీ మెట్రో స్టేషన్లలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారు
## : మంత్రి సీతక్క

**న్యూస్ డెస్క్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):** దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజు మాత్రమే దీక్షా దివస్ చేసేవారని, ఇప్పుడు 10 రోజులపాటు దీక్షా దివస్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏంటో దీక్షా దివస్ లో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా.. ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అలాగే పలు ప్రాజెక్టులు, పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. వీటిని ప్రజలకు వివరించేందుకు 10 రోజులపాటు తాము కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వాటిని అడ్డుకునేందుకే దీక్షా దివస్ ను 10 రోజు చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. ఏది ఏమైనా బీఆర్ఎస్ చేస్తున్న వాటిని ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనన్నారు. బీఆర్ఎస్ వద్ద కేవలం అధికారం మాత్రమే లేదని, కోట్లాది రూపాయలు ఉన్నాయన్నారు. అధికారం ఉంటేనే ప్రజల్లోకి వస్తాం.. లేదంటే రాము అన్న చందంగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందన్నారు.

నాంపల్లి కోర్టుకు సీతక్క: కోవిడ్ ను ఆరోగ్యశ్రీలో చేర్చాలని 2021లో ఆమె ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేపట్టారు. అప్పటి ప్రభుత్వం ఆమెపై కేసు నమోదు చేయగా.. విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు మంత్రి సీతక్క హాజరయ్యారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం-సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు



**ఖమ్మం ఎడ్యుకేషన్, 29 నవంబర్ (కెరటం న్యూస్):** ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు పేర్కొన్నారు. ఖమ్మం లోని అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సర్వజ్ఞ పాఠశాల లో శనివారం ' ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలు- నివారణ చర్యలు అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ పోటీలో 8వ తరగతి విద్యార్థులు శ్రీనాధ్, భగవత్, జాస్మిత శ్రీ, 9వ తరగతి విద్యార్థులు ధన్య శ్రేణిత, ఆదిత్య విజేతలుగా నిలిచారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేందర్ కుమార్ అభినందించారు. విజేతలకు జనవరిలో జరిగే వార్షికోత్సవ సభలో ఘనంగా సన్మానించనున్నట్లు అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, పవిత్ర, తెలుగు ఉపాధ్యాయులు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో బీసీ రిజర్వేషన్లపై సదస్సు..

### జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్ ఐఏఎస్ చిరంజీవులు, డా,, విశారదన్ మహరాజ్ నేడు ఖమ్మం రాక..





**ఖమ్మం బ్యూరో, 29 నవంబర్ (కెరటం న్యూస్):** ఖానాపురం హవెలి లింగన బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన నేడు జరగబోవు బీసీ రిజర్వేషన్ల సదస్సు జయప్రదం కోరుతూ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు సుంకర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో ఈ జిల్లాలో బీసీలు ఎస్సీలు ఎస్టీలు ఐక్యమై ఒక జేఏసీగా ఏర్పడి బహుజన రాజ్యాధికారం బీసీల రిజర్వేషన్ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది ఆ సందర్భంలోనే ఖమ్మం జిల్లాలో 30వ తారీకు మధ్యాహ్నం గుర్రం జగన్మోహన్ రావు ఫంక్షన్ హాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఏర్పాటు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జస్టిస్ ఈశ్వరయ్య రిటైర్ ఐఏఎస్ చిరంజీవి, డా, విశారదన్ మహరాజ్ హాజరవుతున్నారు. కనుక ఈ జిల్లాలో దళిత బహుజన కుల సంఘాలు హాజరై ఈ సదస్సును జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పొడకండి రాంబాబు, ముత్యాలరావు, నరేష్, నాగమణి,పి ఆర్ దేవి తదిరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్మరణలతో ఉప్పొంగిన ముస్తఫానగర్

### శ్రీదివ్య మణికంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మహాపడి పూజ





ఖమ్మం టౌన్, 29 నవంబర్ (కెరటం న్యూస్): ఖమ్మం నగరం ముస్తాఫానగర్ ప్రాంతం శనివారం 'స్వామియో శరణం అయ్యప్ప, అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప' నామస్మరణలతో మారుమ్రోగింది. ఖమ్మం ముస్తాఫానగర్ కి చెందిన శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపాకతిళ్ల నారాయణ నంబూద్రి చేత మహాపడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు వేలాధిగా తరలివచ్చారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలతో అయ్యప్ప మాలధారణ స్వాములు శబరిగిరీశుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ భాస్కర్ గురుస్వామి భజనా బృంధం పాడిన పాటలు భక్తులను తన్మయత్వంలోకి ముంచెత్తాయి. గుంటూరు కి చెందిన రాము భవాని స్వామి పలు దేవతామూర్తుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. 41రోజులు అన్నదానానికి సహకరించిన అన్నదాతలకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ చిర్రా రవి, ప్రధాన కార్యదర్శి పుట్ట మల్లికార్జున్,కృష్ణమూర్తి ,నిదిగొండ శేఖర్,కూరపాటి రవితేజ, సామినేని రవి,గురువేందర్, కిషన్,చెరుకూరి ఉపేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా ప్రొఫెషనల్ డే



ఖమ్మం ఎడ్యుకేషన్, 29 నవంబర్ (కెరటం న్యూస్): త్రివేణి పాఠశాలలో తల్లిదండ్రుల వృత్తుల గొప్పతనం తెలియజేయడం కొరకు విద్యార్థిని విద్యార్థులకు ప్రొఫెషనల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ డే జరుపుకోవడం అనేది పిల్లలు తమ పరిసరాల్లోని కమ్యూనిటీ సహాయకుల గురించి తెలుసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన మరియు నిజ జీవిత మార్గం. చిన్న పిల్లలను వివిధ వృత్తులకు పరిచయం చేయడం వల్ల కమ్యూనిటీ సహాయకుల ప్రాముఖ్యత మరియు మన దైనందిన జీవితంలో వారు పోషించే ముఖ్యమైన పాత్ర గురించి వారికి అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ కమ్యూనిటీ ఎలా పనిచేస్తుందో మరియు కమ్యూనిటీలోని ప్రతి ఒక్కరూ ఎలా ముఖ్యమైన పనిని కలిగి ఉన్నారో పిల్లలకు నేర్పించడానికి ఇది ఒక గొప్ప మార్గం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దీక్ష దివాస్ వేడుకలు





**ఖమ్మం బ్యూరో, 29 నవంబర్ (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దీక్ష దివాస్ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, లింగాల కమల్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29వ తేదీ కెసిఆర్ గారు పూనుకున్న దీక్ష దివాస్ కార్యక్రమంతో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్న మహత్తరమైన రోజుగా వర్ణించిన నేతలు, కెసిఆర్ గారి దీక్షను నీరుగార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను గుర్తుచేసిన తెలంగాణ ఉద్యమకారులు, కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో చావు నోట్ల వరకు వెళ్లి పోరాడిన కేసీఆర్ నవంబర్ 29 దీక్ష దివాస్ సంబంధించిన చిత్రాలను పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చిత్ర ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదట తెలంగాణ ఉద్యమకారుల స్తూపం వద్ద జిల్లా నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలభిషేకం నిర్వహించి, పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య నేతలు మాట్లాడుతూ నాటి కెసిఆర్ ఉద్యమ చరిత్రను నవంబర్ 29 దీక్షా దివస్ చేపట్టిన విధానాలను నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ గారిపై బిఆర్ఎస్ పార్టీపై చేసిన కుట్రలను పార్టీ నేతలు తెలంగాణ ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కాంగ్రెస్ కు నూకలు చెల్లినట్టే.. ఎంపీ వద్దిరాజు

### భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని జోష్యం చెప్పిన ఎంపి వద్దిరాజు

### కొత్తగూడెంలో దీక్షా దివస్ కు ముఖ్య అతిథిగా హాజరు



**వనం నాగయ్య, కెరటం న్యూస్:** బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగాలంటే, అది తమ పార్టీ పాలనలోనే సాధ్యమవు తుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపించి కఠోరమైన దీక్ష చేబూని ఢిల్లీ పాలకుల మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. దీక్షా దివస్ సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో రెండేళ్ల నుంచి రాక్షస పాలన సాగుతున్నదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలిచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు 42% రిజర్వేషన్లతో పాటు బీసీల సంక్షేమం, అభివృద్ధికి 56 వాగ్ధానాలు చేసి, ఆచరణలో మాత్రం ఏ ఒక్కటి కూడా అమలుపర్చలేదని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. ఎన్నికల నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు 23% కాకుండా అందులో సగం సర్పంచ్ స్థానాలను కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. బీసీలు మాత్రమే కాకుండా కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత, మహిళలు, మైనారిటీలు రేవంత్ రెడ్డి పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు గాను కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి ఈరోజుకు 16 ఏళ్లు పూర్తయ్యిందన్నారు.ఇది మర్చిపోలేని, మరుపురాని చారిత్రాత్మకమైన రోజు అని, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టడమే కాక అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పేరు ప్రఖ్యాతలు సూర్యచంద్రులు ఉన్నంత వరకు నిలిచి ఉంటాయని ఎంపీ వద్దిరాజు వివరించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రిగా కేటీఆర్ ఉన్న పదేళ్లలో హైదరాబాద్ ఐటీ, ఫార్మా రంగాలలో అగ్రగామిగా నిలిచిందని, ఈ వాస్తవాన్ని నిన్న ఒక



సందర్భంలో బీజేపీ నాయకులు కూడా ప్రస్తావించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ 25వ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభకు 10 లక్షలకు పైగా జనం తరలివచ్చి పార్టీకి, మహానేత కేసీఆర్ బ్రహ్మరథం పట్టడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని, అప్పుడే తమకు న్యాయం జరుగుతుందని బీసీలతో పాటు అన్ని వర్గాల వారు ఎదురు చూస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ దీక్షాదివస్ సందర్భంగా ఇందుకోసం మనమందరం ప్రతిన బూనుదాం అని ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మహానేత కేసీఆర్ నాయకత్వాన జరిగిన తెలంగాణ మహోద్యమానికి సంబంధించిన ఛాయా చిత్రపదర్శనను ఏర్పాటు చేశారు.రాష్ట్రాన్ని సాధించి పెట్టి తెలంగాణ ప్రజల దాస్య శృంఖలాలు తెంచిన మహానేత, అభివృద్ధి ప్రధాత కేసీఆర్ నిలువెత్తు ఫోటోకు ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు పాలాభిషేకం చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలజల్లిన తర్వాత సమావేశం ప్రారంభమైంది. కార్యక్రమంలో నాయకులు రంగనాథ్,కనకేష్ పటేల్, రాజా గౌడ్,తొగరు రాజశేఖర్, కే నవతన్, అనుదీప్, శాంతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. దీక్షాదివస్ సందర్భంగా తెలంగాణ భవన్, దాని పరిసరాలు గులాబీ మయంగా మారింది, జెండాలు, ఫ్లెక్సీలు,బ్యానర్లు, తోరణాలతో నిండిపోయింది. ఈ సమావేశానికి పలువురు ఉద్యమకారులు,గులాబీ కండువాలు ధరించిన బీఆర్ఎస్ శ్రేణులు సుమారు 3వేల మంది హాజరయ్యారు, వీరంతా "జై తెలంగాణ జైజై తెలంగాణ", "జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు", "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్", "వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. సమావేశం అనంతరం అందరూ కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.



# డిసెంబర్ 1న డీసీసీ అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం



**ఖమ్మం బ్యూరో, 29 నవంబర్ (కెరటం న్యూస్):** డిసెంబర్ 1 న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కి నూతన అధ్యక్షులుగా నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించిన విషయము అందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి వైరా మండలం లక్ష్మీపురానికి చెందిన సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ్ ను నియమించగా ది 01- 12- 2025 న మధ్యాహ్నం 03.00 గంటలకు డిసెంబర్ ఒకటో తారీఖున జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొనెదరు. వీరితో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు నాయుడు సత్యనారాయణ, రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు పాల్గొనెదరు. జిల్లా కాంగ్రెస్ నాయకులు , జిల్లా లోని మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆత్మ కమిటి చైర్మన్ లు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి

**ఖమ్మం ఎడ్యుకేషన్, 29 నవంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఆదివారం రోజు కల్లూరు పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్, పారుపల్లి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ గురించి విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం. వెంకట్ ముఖ్య అతిథిగా హాజరౌతారని తెలియజేశారు.

# క్రికెట్ లవర్స్‌కు పండుగలాంటి వార్త..

## WPL-2026 షెడ్యూల్ విడుదల




**స్పోర్ట్స్ న్యూస్, 29 నవంబర్ (కెరటం న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహిళల ప్రీమియర్ లీగ్ (WPL)-2026 పూర్తి షెడ్యూల్‌ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. 2026 జనవరి 9న నవీ ముంబైలో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో టోర్నీ అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌ను నవంబర్ 27న జరిగిన మెగా వేలంలోనే WPL చైర్మన్ జయేష్ జార్జ్ ముందుగా ప్రకటించిన తేదీలకు అనుగుణంగానే విడుదల చేశారు. 28 రోజుల్లో రెండు వేదికల్లో మొత్తం 22 మ్యాచ్‌లు జరగనున్నాయి.



ఇక ఫస్ట్ ఫేజ్ మ్యాచ్‌లు జనవరి 9 నుంచి 17 వరకు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో, సెకండ్ ఫేజ్ మ్యాచ్‌లు ఫైనల్‌తో పాటు ఎలిమినేటర్ మ్యాచ్‌లు జనవరి 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు వడోదరలోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనున్నాయి. ఇటీవల జరిగిన WPL మెగా వేలంలో మొత్తం 277 మంది క్రీడాకారిణులు రిజిస్టర్ చేసుకోగా, అందులో కేవలం 67 మంది మాత్రమే అమ్ముడయ్యారు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్, దీప్తి శర్మ వంటి స్టార్లు భారీ ధర పలికారు. కాగా, ఈ టోర్నీని జనవరి-ఫిబ్రవరిలోనే నిర్వహించడంతో ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న పురుషుల టీ20 వరల్డ్ కప్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా జరుగనుంది. WPL-2026 టికెట్లు, లైవ్ టెలికాస్ట్‌కు సంబంధించిన వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని బీసీసీఐ స్పష్టం చేసింది.

# నాన్న చేసిన ఆలస్యమే నన్ను హీరోయిన్ చేసింది.. లేదంటే..



**మూవీ న్యూస్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):**సినిమా రంగంలో అందరికీ సమాన అవకాశాలు రావు. కొంతమందికి ఎంతో కష్టపడి అవకాశాలు రావాల్సి వస్తే, మరికొందరికి ఆడిషన్‌కు వెళ్లిన క్షణంలోనే అదృష్టం తలుపు తడుతుంది. ఆ 'అదృష్టవంతుల' జాబితాలో కృతి శెట్టి కూడా ఒకరు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఒక కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకు వెళ్లిన ఆమె, ఆడిషన్ పూర్తయ్యాక తనను తీసుకెళ్లడానికి నాన్న వస్తానన్నారని చెప్పింది. కానీ ఆయనకి కొంచెం ఆలస్యం అయింది. ఆ గ్యాప్‌లో పక్కనే ఉన్న మరో స్టూడియోలోకి వెళ్లిపోయింది.

అక్కడ అప్పుడు ఒక సినిమా కోసం ఆడిషన్స్ జరుగుతున్నాయి. ఆమెను చూసిన యూనిట్ సభ్యులు.. "సినిమాల్లో నటించే ఇంట్రెస్ట్ ఉందా?" అని అడిగారు. ఏం అని చెప్పాలో తెలియక కృతి తన అమ్మ నంబర్‌ను ఇచ్చి బయటకు వచ్చేసింది. కొద్ది సేపటికి వాళ్లు ఆమె తల్లికి ఫోన్ చేసి, ఆడిషన్ కోరారు. అలా ఒక్కో మెట్టు ఎక్కుతూ చివరకు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన 'ఉప్పెన' చిత్రానికి కృతి శెట్టిని హీరోయిన్‌గా ఫైనల్ చేశారు."అన్నీ చకా చకా జరిగిపోయాయి.. నిజంగా నమ్మలేకపోయాను," అని కృతి నవ్వుతూ చెప్పింది. 'ఉప్పెన' చిత్రంతో బాక్సాఫీస్‌ను దుమ్ములేపిన కృతి శెట్టిని ఓవర్‌నైట్ స్టార్‌గా మారింది. కానీ ఆ తర్వాత ఆమెకు అనుకున్నంతగా హిట్స్ రావడం లేదు.

శ్యామ్ సింగా రాయ్ (నాని), బంగార్రాజు (నాగ చైతన్య) పర్వాలేదనిపించిన ఆ తర్వాత వచ్చిన ది వారియర్ (రామ్), మాచర్ల నియోజకవర్గం (నితిన్), కస్టడీ (చై), ఈ అమ్మాయి గురించి మీకు చెప్పాలి (సుధీర్ బాబు), మనమే (శర్వా).. ఈ చిత్రాలేవీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. దీంతో కృతి కెరీర్ కొంత మందగించింది. కొంత గ్యాప్ తర్వాత కృతి ప్రస్తుతం తమిళంలో రెండు ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. వా వాతియార్, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే చిత్రాలు చేస్తుండగా ఇవి త్వరలోనే థియేటర్లలోకి రానున్నాయి. ఈ రెండు ప్రాజెక్ట్స్‌పై తమిళ ఇండస్ట్రీలో మంచి బజ్ ఉంది. రెంటితోనైనా కృతి మళ్లీ హిట్ ట్రాక్‌లోకి వస్తుందా అన్నది ఇప్పుడు అభిమానుల ఆసక్తికర చర్చగా మారింది.

# రాజమౌళి -మహేశ్ బాబు సినిమా టైటిల్ వివాదం క్లియర్.?

**మూవీ న్యూస్ , 29 నవంబర్ (కెరటం న్యూస్):**ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ 'వారణాసి' పై ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. 2027లో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించినప్పటి నుంచి సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'వారణాసి' అనే టైటిల్‌ను తెలుగులో గతంలోనే వేరే నిర్మాణ సంస్థ రిజిస్టర్ చేసుకున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా ఈ టైటిల్ వివాదం పరిష్కారమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. వేరే నిర్మాణ సంస్థ కేవలం తెలుగులో మాత్రమే ఈ టైటిల్‌ను రిజిస్టర్ చేసుకోవడంతో, చిత్ర బృందం (రాజమౌళి టీమ్) తెలుగు వెర్షన్ టైటిల్‌లో స్వల్ప మార్పు చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ సినిమా పలు భాషల్లో విడుదల కానున్నందున, తెలుగులో మాత్రం 'రాజమౌళి వారణాసి' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇతర అన్ని భాషల్లో మాత్రం 'వారణాసి' అనే ఒరిజినల్ టైటిల్‌నే కొనసాగించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై చిత్ర యూనిట్ త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఖలేజా సినిమా టైంలో కూడా ఇలా టైటిల్ వివాదం ఎదుర్కోగా.. మేకర్స్ ఆలోచించి మహేశ్ ఖలేజా అనే పేరుతో విడుదల చేయగా.. వివాదం సద్దమణిగింది.

